క్లుప్తంగా

ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు



మల్హర్: మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్(జాతీయ సేవ సమితి) ఆవిర్భావ వేడుకలను ప్రోగాం అధికారి మద్దెల రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్‌లో చేరడం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సోదర భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని వివరించారు. ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్‌లో చేరి నవ సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ ప్రవీణ్, అధ్యాపకులు నరేందర్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, భరత్‌రెడ్డి, రమేష్, సీనియర్ అసిస్టెంట్ రాములు, సబార్డినేట్ షబ్బీర్ పాల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించుకుందాం..



మంగపేట: తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తూ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మండల ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జ యరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెంకన్న హాజరై మాట్లాడారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామ గ్రామాల్లో గడప గడపకు తెలియచేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. జిల్లా నాయకులు యానయ్య, వెంకట్‌రెడ్డి, భగవాన్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నరేష్, నర్సింహారావు, వెంకన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమతెరల పంపిణీ

ఏటూరునాగారం: మండలంలోని ఆయా గ్రామాల్లో నివసిస్తున్న గొత్తికోయలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండడానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దోమతెరలను పంపిణీ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గొత్తికోయలకు దోమతెరలను సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్, లయన్స్ క్లబ్ వారు అందజేశారు. రాయబంధం, చింతలపాడు, సంద్రగూడెం, కొమరం భీమ్‌నగర్‌లలో నివసిస్తున్న గొత్తికోయలు విష జ్వరాల భారిన పడుతున్నారని తెలుసుకున్న సీఐ రాజు వారికి రక్షణ కల్పించాలని నిర్ణయించుకున్నారు. దాంతో హైదారాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నగరాలకు చెందిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు సమాచారాన్ని అందించారు. వెంటనే స్పందించిన వారు గొత్తికోయ ప్రాంతాల్లోకి వెళ్లి అక్కడ దోమతెరలను అందించారు. వివేకానందపురం లయన్స్ క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు, వరంగల్‌కు చెందిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శరత్ బాబులు మాట్లాడుతూ.. అత్యంత వెనుకబడిన ఆదివాసీలు విష జ్వరాల భారిన పడకుండా దోమ తెరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు వద్దిరాజు, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర గ్రామ శివారుల్లో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. రహదారిపై వచ్చి వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

గణపతి మండపాల వద్ద అన్నదానం

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని కృష్ణకాలనీ, కారల్ మార్క్స్‌కాలనీ, సుభాష్ కాలనీ, గాంధీ నగర్, 2 ఇంక్లైన్ బారెక్స్, ఫక్కీర్ గడ్డ, హనుమాన్‌నగర్, జవహర్ నగర్ కాలనీ, రాజీవ్ నగర్ మండపాల్లోని గణనాథులను కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీల నిర్వాహకులు గండ్ర సత్యనారాయణరావును శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, రంజిత్, 29వ వార్డు ఇన్‌చార్జ్ మహేష్, యూత్ నాయకులు రజిని కాంత్, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని సుబాష్ కాలనీలోని గణపతి మండపం వద్ద శివ బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్‌నాయకులు, తొట్టె శ్రీను, మద్దెల సదానందం, పానుగంటి తిరుపతి, మేడ రాజేష్, మండల రాజు, చెంచు రాము, లక్ష్మణ్, రమేష్, సురేష్, వెంకటేశ్, కార్తీక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: శివబాలగణపతి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

కాటారం: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం, చింతకాని ఎక్స్‌రోడ్‌లోని గణేశ్‌నగర్‌లో పాడి రమేశ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద ఆదివారం మహాన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఏక్కాహం కార్యక్రమం చేపట్టారు. మండపాల వద్ద గణపతులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సర్పంచ్‌లు తోట రాధమ్మ, దబ్బెట సరోజనరాజేశ్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేసి అన్నదానం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మద్ది నవీన్, అధ్యక్షుడు చీర్ల శ్రావణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు, అన్నదాన దాత పులి నిర్మల అశోక్, ప్రధాన కార్యదర్శి మద్ది సూరిబాబు, బీరెల్లి అంజయ్య, గణేశ్‌నగర్ అధ్యక్షుడు చీర్ల సమ్మిరెడ్డి, పాడి రమేశ్, కోటేశ్వరచారి, మాజీ సర్పంచ్ మండల లక్ష్మారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



కాటారం: కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

సామూహిక కుంకుమ పూజ

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఎర్రగుంటపల్లిలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ఆదివారం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.



కాటారం: గణేశ్‌నగర్ గణపతిమండపం వద్ద ..



భూపాలపల్లి రూరల్: పూజలు నిర్వహిస్తున్న సత్యనారాయణరావు



కాటారం: భక్తాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

కమిటీ ఎన్నిక



నియామక పత్రం అందిస్తున్న అశోక్

ములుగు రూరల్: గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాలగుడు వెంకటకృష్ణ, ఉపాధ్యక్షుడిగా మండడి ఉత్తరయ్య, గాందర్ల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా తేళ్ల హరిప్రసాద్, కార్య నిర్వహణ కార్యదర్శిగా ముండ్రాతి ప్రవీణ్, కోశాధికారిగా మాచినేని రాజారావు, ప్రచార కార్యదర్శిగా గోపిదాసు ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులుగా మంగ నరిసింహ, కాముర్‌రెడ్డి, కవిందర్, రామారావులను ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాంనాయక్, పన్నాల ఎల్లారెడ్డి, సుధాకర్, వెంకన్న, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకానికి అర్హులెవరు?

మంగపేట: ప్రభుత్వం అమలులోకి తెచ్చిన గృహలక్ష్మి పథకానికి అర్హులు ఎవరని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భగవాన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకానికి అర్హులు ఇళ్లు లేని నిరుపేద ప్రజలా లేక బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలా అన్నారు. మండలంలో గృహలక్ష్మి పథకం అమలులో అధికార పార్టీ నాయకులు హడావుడి చేస్తున్నారని, వారి రాజకీయ పలుకుబడి ఉపయోగించి వారి పార్టీకి చెందినవారు, ఇళ్లు ఉన్నవారిని లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. గృహలక్ష్మి పథకం ద్వారా వచ్చిన ఇళ్లను పార్టీలకు అతీతంగా అర్హులైన అబ్ధిదారులకు మంజూరు చేయాలని అధికారులను కోరారు.

దోమల వ్యాప్తిని అరికట్టాలి



మురుగు కాల్వను చూపుతున్న శ్రీహరి, రాజు

కాటారం: మండల కేంద్రంలోని దోమల వ్యాప్తిని అరికట్టాలని వార్డు సభ్యుడు కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ నాయకుడు చీమల రాజు తెలిపారు. గ్రామంలోని పలు వార్డులను వారు ఆదివారం పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న గ్రామ పంచాయతీలో ఇప్పటి వరకు దోమల నివారణ మందు పిచికారీ చేయలేదని దీంతో దోమల వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారన్నారు. వీధులన్ని బురద మయం కావడంతో పాటు గుంతల్లో నీరు చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. ప్రజలు ఆస్పత్రుల పాలై ఆర్థికంగ నష్టపోతున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయితీ సర్పంచ్, కార్యదర్శి నిర్లక్ష్యంతో దోమల నిరవారణ మందు స్ప్రే చేయకపోవడంతోనే అనార్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. కలెక్టర్ స్పందించి గ్రామపంచాయతీ పరిధిలో దోమల మందు పిచికారీ జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

నియామకం



టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శిగా నారాయణపూర్ గ్రామానికి చెందిన బొల్లారపు రాజును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆదేశాల మేరకు నియమించినట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వారణాసి అజయ్ తెలిపారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో ఎస్సీసెల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మండల నాయకులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత నేత్ర పరీక్షలు

మహదేవపూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వరంగల్‌కు చెందిన ప్రైవేట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అపరేషన్స్ అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ కార్డుపై ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, డాక్టర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్టమధు

మహదేవపూర్: మండల కేంద్రనికి చెందిన ముస్లిం యువత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మంథని ఇన్‌చార్జ్ పుట్టమధు సమక్షంలో పార్టీలో చేరారు. సీఎం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పుట్టమధుకు అండగా ఉంటూ రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిచాలని చేరినట్లు తెలిపారు. సర్పంచ్ శ్రీపతిబాపు, ఉపసర్పంచ్ సల్మాన్, పీఏసీఎస్ డైరెక్టర్ ఇబ్రహీం ఉన్నారు.

'నిరుద్యోగులతో చెలగాటం'

చిట్యాల: నిరుద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం అడుతూ లీకేల పేరుతో మోసం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికలలో ఇంటికో ఉద్యోగం అంటు హామీ ఇచ్చి నిత్యం లీకేజీలతో తెలంగాణలోని నిరుద్యోగుల జీవితాలను సర్వ నాశనం చేస్తున్న కేసీఆర్‌కు రానున్న ఎన్నికల లో తగిన గుణపాఠం చేప్పాలన్నారు.

ఒకరికి గాయాలు

ఏటూరునాగారం: బుట్టాయిగూడెం బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కుమ్మరి పెద్దోని వెంకటయ్యకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్‌హాల్ లో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి వచ్చి తిరిగి వెళ్తుండగా ద్విచక్రవాహనం మండలంలోని రొయ్యూర్ వద్ద అదుపుతప్పి కిందపడ్డారు. గాయాలు కావడంతో గ్రామస్తులు 108లో సామాజిక ఆస్పత్రికి తరలించారు.

నిరుపయోగంగా నిఘా నేత్రాలు



చెట్టు చాటున ఉన్న నిఘా నేత్రం



స్తంభానికి వృథాగా ఉన్న సీసీ కెమెరా

చిట్యాల: మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. గత కొంత కాలం నుంచి అవి పని చేయడం లేదు. గ్రామాల్లో నూతనంగా నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తున్నా పోలీసులు.. మండల కేంద్రంలో ఉన్న వాటిని మరమ్మతులు చేయకపోవడం ఎంటని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలం క్రితం పిడుగుపాటుకు కెమెరాల ఐసీలు కాలిపోవడంతో ఇప్పటి వరకు మరమ్మతులకు నోచుకోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సీసీ కెమెరాలను మరమ్మతు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు వాహనాదారులు, ప్రజలు కోరుతున్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి

కాటారం: అక్టోబర్ 2న నిర్వహించే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మహేందర్ మాట్లాడారు. ఆత్మ గౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం అక్టోబర్2, 1998లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాంగం కూనీ చేయబడుతుందని ఆరోపించారు. దానికి నిదర్శనం ఇటీవల జరిగిన కొత్త పార్లమెంట్ ప్రారంభ సభలో సభ్యులకు ఇచ్చిన రాజ్యాంగ పీఠికలో సామ్యవాదం , లౌకికత్వం అనే అంశాలను తొలిగించడమే అన్నారు. సనాతన ధర్మం పేరుతో రాజ్యాంగం స్థానంలో మనుధర్మశాస్త్రాన్ని కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారని రాజ్యాంగాన్ని రక్షించుకోవ దానికి కేవీపీఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న మహేందర్

గులాబీ జెండా ఎగరడం ఖాయం

మంగపేట/ఎస్ఎస్ తాడ్వాయి: వచ్చే ఎన్నికల్లో ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి దీమా వ్యక్తం చేశారు. మంగపేట మండలంలోని కమలాపురంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, ఎస్ఎస్ తాడ్వాయిలో పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిలుగా వారు హాజరై మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయని ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఉందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని కేవలం బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. ఎంతో మంది ప్రజలకు నియోజకవర్గంలో పోడు భూములకు సైతం పట్టాలు అందాయన్నారు. కమలాపురంలోని సమావేశంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, మంగపేట మండల ఇంచార్జి తుమ్మ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థానం రెనోవేషన్ కమిటీ చేర్మన్ కూతుల కంటి ముకుందం, జిల్లా రైతుబందు సబ్యులు పచ్చా శేషగిరిరావు, ఎస్ఎస్ తాడ్వాయిలో ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, సర్పంచులు గడ్డం అరుణ, నాగేశ్వర్ రావు, చిడం బాబురావు, శ్రీధర్, నాయకులు సిద్ద బోయిన వసంతరావు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



మొగుళ్లపల్లి: పరామర్శిస్తున్న ఎమ్మెల్యే



మహాముత్తారం: పరామర్శిస్తున్న నారాయణరెడ్డి

మొగుళ్లపల్లి: మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన అబ్బు రాజేందర్‌రెడ్డి టేకుమట్ల మండలంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం పరామర్శించారు. రాజేందర్ కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటానన్నారు. జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చెర్మన్ కోడారి రమేష్ ఉన్నారు.

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అందే భాస్కరాచారి తండ్రి అందే నారాయణ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులను కాటారం పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ సాంబశివ రెడ్డి, నాయకులు సుగుణాకర్‌రావు, డోలి అర్జయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

టేకుమట్ల(గోరికొత్తపల్లి): గోరికొత్తపల్లి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన బానోతు జోగ్యానాయక్, వేముల రవి, గట్టు రాజయ్య, బండారి కొమురయ్య ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు వెంకటేష్‌యాదవ్, కుమారస్వామి, భాస్కర్, యుగేందర్, జ్ఞానేందర్, శ్రీనివాస్, తిరుపతి, వెంకటేష్, పత్తి తిరుపతి, శివ, తదితరులు పాల్గొన్నారు.



గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లిలో ..

'ఆదివాసీలను విస్మరించిన ప్రభుత్వం'

వెంకటాపురం(కె): ఆదివాసీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ఆదివాసీ సీనియర్ నాయకుడు పూనెం సాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో ఆదివాసీల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల స్వయం పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫేస్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆదివాసీలకు స్వయం పాలన ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు. నాయకులు కంతి వెంకటకృష్ణ, సూర్యం, మోహన్, నాగేశ్వరావు ఉన్నారు.



మాట్లాడుతున్న సాయి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



ములుగు రూరల్: చెవిలో పువ్వులతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



ఎస్ఎస్‌తాడ్వాయి: ఆర్చ్ వద్ద పూజలు చేస్తున్న అంగన్‌వాడీలు

ములుగు రూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు సమ్మెలో భాగంగా 14వ రోజు ఆదివారం చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రజేందర్ మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మరాణి, మోక్షరాణి, భాగ్యలక్ష్మీ, సుమతి, పద్మావతి, కొమురమ్మ, రాజమ్మ, మానస, కల్పన తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బోనాలు ఎత్తుకుని డప్పుచప్పులతో జాతీయ రాహదారిపై సమ్మక్క ఆర్చీ ద్వారం వరకు ర్యాలీగా వెళ్లారు. ఆర్చీ ద్వారం వద్ద వనదేవతలకు నీళ్లు అరగించి పూజలు చేశారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వ పరిష్కరించేలా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ.. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జమునారాణి, ఈసం ఆదిలక్ష్మీ, సుజాత, ఇర్ప రజిత, మంజుల, సరిత, రుక్మిణి, నాగమణి పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతు చేయాలని ధర్నా

కాటారం: కాళేశ్వరం నుంచి భూపాలపల్లి వరకు గల జాతీయ రహదారి గుంతలమయంగా అధ్వానంగా మారి నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ జనగామ రవికుమార్ అన్నారు. గుంతలమయమైన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో కాటారం ప్రధాన కూడలిలో ధర్నా చేపట్టారు.



ఆందోళన చేస్తున్న బీఎస్పీ నాయకులు